ప్రకాశం జిల్లా తేది:04.02.2025

శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవాలయం రథసప్తమి సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ గారు.

మార్కాపురం టౌన్ లోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవాలయములో మంగళవారం ఉదయం జిల్లా ఎస్పీ గారు ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జరుగుతున్న మహోత్సవంలో భాగంగా రథసప్తమి సందర్భంగా అక్కడి భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ గారు స్వయంగా పర్యవేక్షించినారు.

దేవాలయం ఆలయ పరిసరాలు, ప్రవేశ మార్గములు, రథసప్తమి వద్ద భద్రతా మరియు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. దేవాలయం, రథం వద్ద భద్రత ఏర్పాట్లను పోలీస్ అధికారులతో మరియు ఆలయ కమిటీ సభ్యులతో సమీక్షించి పలు సూచనలు తెలియచేసినారు. దర్శనానికి విచ్చేసే భక్తులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయం వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియచేసినారు.

జిల్లా ఎస్పీ గారి వెంట మార్కాపురం డిఎస్పీ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, మార్కాపురం సిఐ సుబ్బారావు, మార్కాపురం టౌన్ ఎస్సై సైదుబాబు, రూరల్ ఎస్సై అంకమరావు, ఎస్ఐ Dr.రాజమోహన్ రావు, ట్రాఫిక్ ఎస్సై అహరోను మరియు సిబ్బంది ఉన్నారు.









RAJ TRADERS
Paragon